# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించి గెలిపించండి





టేకులపల్లి: ప్రచారంలో మాట్లాడుతున్న బానోత్ హరిప్రియ, ఇల్లెందు రూరల్: మాట్లాడుతున్న ఊకే అబ్బయ్య, పార్టీలో చేరిన వారితో దిండిగాల రాజేందర్, శీలం రమేశ్

టేకులపల్లి, నవంబర్ 28: ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంలో ఇల్లెందు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని బీఆర్ఎస్‌ను ఆదరించి నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ అభ్యర్థించారు. మంగళవారం మండలంలోని కోయగూడెం గ్రామపంచాయతీ పరిధి హన్మతండా, దంతెలతండా, బోవోజితండా, రావులపాడు, గంగాపురం గ్రామాల్లో హరిప్రియ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలో ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు.ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌ను, ఇల్లెందులో నన్ను ఆశీర్వదించి కారు గుర్తుపై మీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలు నాయక్, బానోత్ రామ, బానోత్ కిషన్, చీమల సత్యనారాయణ, దళపతి శ్రీనివాసరాజు, నెల్లూరి రాంబాబు, చీమల రామకృష్ణ, భూక్యా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్ హ్యాట్రిక్.. హరిప్రియ డబుల్ ధమాకా**

ఇల్లెందు రూరల్, నవంబర్ 28: సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్‌తో పాటు ఇల్లెందులో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ డబుల్ ధమాకాతో గెలుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య అన్నారు. మంగళవారం మండలంలోని హనుమంతులపాడు నుంచి ఇల్లెందు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పాలించిన కాంగ్రెస్ కనీసం కరెంటు, నీరు ఇవ్వలేకపోయిందన్నారు. నేడు కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీలతో ముందుకు వచ్చి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. హరిప్రియ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక**

ఇల్లెందు రూరల్, నవంబర్ 28: మండలంలోని బొజ్జాయిగూడెం గ్రామానికి చెందిన 80 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి మంగళవారం చేరాయి. వీరికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, పార్టీ మండల అధ్యక్షుడు శీలం రమేశ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరడం శుభపరిణామమన్నారు. నవంబర్ 30న ఓట్లు వేసి హరిప్రియను గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, నాయకులు బానోత్ రమేశ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో బైక్ ర్యాలీ**

టేకులపల్లి, నవంబర్ 28: ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపును కోరుతూ బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఇంటింటి ప్రచారం చేసి కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రిను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఊట్కూర్‌లో ప్రచారం..**

కారేపల్లి, నవంబర్28 : బీఆర్ఎస్ పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ విజయాన్ని కాంక్షిస్తూ కామేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు ఊట్కూర్ గ్రామంలో మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొనకంచి శంకర్, బట్టు శంకర్‌నాయక్, షేక్ సలీం, ఏపూరి పాపారావు, నల్లమోతు సుధాకర్, ఈసం పాపారావు, హన్మంతరావు, అంచిని నర్సింహారావు, గుడిమట్ల వెంకటేశ్వర్లు, జర్పల భగవాన్ నాయక్, రామోజీనాయక్, వీరన్న పాల్గొన్నారు.





టేకులపల్లి: ప్రచారం చేస్తున్న హరిప్రియ, నాయకులు, కార్యకర్తలు, బైక్ ర్యాలీలో యూత్ నాయకులు, మహిళలు, కారేపల్లి: ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

## దమ్మాలపాటికి రాజకీయ భిక్ష పెట్టింది
# ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనే

### సీఎం కేసీఆర్ హరిప్రియకు బీఫాం ఇస్తే రాజకీయాలు చేశావ్

### విలేకర్ల సమావేశంలో జేఏసీ నాయకులు



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

ఇల్లెందు, నవంబర్ 28: మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుకు రాజకీయ భిక్ష పెట్టింది ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్ అని జేఏసీ నాయకులు మేకల శ్యామ్, స్వామినాయక్, పండుగ ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అయితా కాంప్లెక్స్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్‌గా టికెట్ ఇచ్చి గెలిపించి అధికారం ఇచ్చి అందలమెక్కిస్తే హరిప్రియ పైనే కుట్రలు, కుతంత్రాలు, విమర్శలు చేస్తూ పార్టీకి వెన్నుపోటు పొడిచావని ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ ఆశీర్వదించి బీఫాం అందిస్తే అడ్డుపడుతూ పన్నాగాలు పన్నాడన్నారు. కనీసం వార్డు కౌన్సిలర్‌కు ఉన్న రాజకీయ అనుభవం కూడా లేదన్నారు. మున్సిపాలిటీలో 24 వార్డుల్లోని 15 వార్డులన్నీ నీకు వ్యతిరేకంగా ఉన్న విషయం తెలుసా అన్ని ప్రశ్నించారు. పార్టీలో చేరిన మూడు నెలల్లో పదవిచ్చి గౌరవాన్నిస్తే హరిప్రియను విమర్శించే స్థాయికి రావడం తగదన్నారు. కౌన్సిలర్లను చిన్నచూపు చూస్తూ వేధించిన సంగతి నియోజకవర్గ ప్రజలందరికి తెలుసన్నారు. మరోమారు హరిప్రియ జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్, మాదిగ జేఏసీ, మాల మహానాడు, ఎల్‌హెచ్‌పీఎస్ సంఘాల సంపూర్ణ మద్దతుతో హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలవబోతుందన్నారు. కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్‌రావు, అబ్బూరి సునీల్, బొప్పి భాగ్య, రాచపల్లి చంద్రశేఖర్, రాయలింగు, తిరుమలరావు, సంజీవరావు, కిరణ్, నవీన్, పిట్టల సుమన్, వేమూరి భాస్కర్, రాజేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి తోటను ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు

### రూ.4 లక్షల మేర పంట నష్టం



ధ్వంసమైన మిర్చి తోట

ఇల్లెందు రూరల్, నవంబర్ 28: గుర్తు తెలియని దుండగులు మిర్చి తోటను ధ్వంసం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని వీరాపురం గ్రామానికి చెందిన బానోత్ రాందాస్‌కు చెందిన ఎకరన్నర పొలంలో మిర్చి పంటను వేశాడు. సోమవారం అర్ధరాత్రి కొంత మంది గుర్తు తెలియని దుండగులు పొలంలోకి వచ్చి మిర్చి పంటను ధ్వంసం చేశారు. సుమారు రూ.4 లక్షల మేర పంట నష్టం జరిగిందని బాధితుడు రాందాస్ పేర్కొన్నాడు. మిర్చి తోటను ధ్వంసచేసిన దుండగులను కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు అధికారులను కోరాడు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపాడు.

## ముస్లిం మైనార్టీల ఓట్లు హరిప్రియకే

### మున్సిపల్ వైస్ చైర్మన్ జానీపాషా



మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జానీపాషా

ఇల్లెందు రూరల్, నవంబర్ 28: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలందరూ బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియకే ఓట్లు వేసి గెలిపించుకుంటారని మున్సిపల్ వైస్ చైర్మన్ జానీపాష అన్నారు. మంగళవారం అయితా ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ముస్లిం మైనార్టీ సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ముస్లింల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణలో ముస్లింల భద్ర త, సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. ముస్లింల కోసం అండగా నిలబడుతున్న సీఎం కేసీఆర్, హరిప్రియకు ఓటేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆజామ్, కోఆప్షన్ సభ్యుడు ఘాజీ, మతపెద్దలు హుస్సేన్ అలీ, నభి, మునాఫ్, చాంద్‌పాష, పాషా, ఇమ్రాన్, అతిక్, అర్షద్, వహిద్, అశ్వాక్, సర్దార్, జబ్బార్, ముస్లీం, మస్జిద్ ఇమామ్, మోజమ్ పాల్గొన్నారు.

## 30 వరకు వైన్, బార్ షాపులు బంద్

### ఎక్సైజ్ సీఐ బీ రామ్‌ప్రసాద్



వైన్ షాపును సీజ్ చేస్తున్న ఎక్సైజ్ శాఖాధికారులు

ఇల్లెందు రూరల్, నవంబర్ 28: ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీ వరకు వైన్, బార్‌షాపులు బంద్ చేసి సీల్ వేస్తున్నామని ఇల్లెందు ఎక్సైజ్ సీఐ బీ రాంప్రసాద్ అన్నారు. మంగళవారం ఇల్లెందు, టేకులపల్లి, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని వైన్‌షాపులు, బార్ షాపులను తనిఖీ చేసి మూయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వ తేదీ వరకు మండలంలోని బార్, వైన్ షాపులు మూసి ఉంటాయన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు పీ రమాదేవి, కే గోవర్ధన్, సమీఉల్లాఖాన్, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.


## ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



కవాతులో డీఎస్పీ, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది

టేకులపల్లి, నవంబర్ 28: ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి కోరారు. మంగళవారం స్థానిక రామాలయం వద్ద నిర్వహించిన పోలీసు కవాత్‌ను డీఎస్పీ ప్రారంభించారు. ఈ కవాత్ రామాలయం నుంచి సెంటర్ మీదుగా రేగులతండా, టేకులపల్లి పై సెంటర్ వరకు నిర్వహించిన కవాత్‌లో సీఆర్పీఎఫ్ 150, చత్తీస్ఘడ్ నుంచి 100 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రవాశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. మండలంలో 144సెక్షన్ అమలులో ఉందన్నారు. కార్యక్రమంలో టేకులపల్లి, ఇల్లెందు సీఐలు ఇంద్రసేనా రెడ్డి, కర్ణాకర్, ఎస్సైలు గన్‌రెడ్డి రమణా రెడ్డి, ఎస్బీ ఎసై రాజేందర్ పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలను అధ్యయనం చేయాలి



మాట్లాడుతున్న పులిగళ్ల మాధవరావు

ఇల్లెందు రూరల్, నవంబర్ 28: మహనీయుల జీవితాలను అధ్యయనం చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీపీడీసీ ప్రధాన కార్యదర్శి పులిగళ్ల మాధవరావు అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి నివాలి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో మహాత్మా జ్యోతిరావు పూలె చేసిన ఉద్యమాలు, సంస్కరణలు పోరాటాలు నేటి భారతదేశ నిర్మాణానికి పునాదులుగా మారాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బిందుశ్రీ, జీ శేఖర్, కిరణ్‌కుమార్, చెంచురత్నయ్య, ఇంద్రాణి, తోడేటి రాజు, డాక్టర్ రమేశ్, సురేందర్, రాజు పాల్గొన్నారు.